టారు. తప్పెట గతికి అనుగుణంగా రకరకాల అడుగులు వేస్తారు. జానపద చర్యవాద్యాలలో తప్పెట ముఖ్యమైంది. దీన్ని డప్పు, పలక, కనక తప్పెట అనే పేర్లున్నాయి. మంగల వంశపారంపర్య వాద్యం కానీ ఈనాడు అన్ని కులాలవారు నేర్చుకున్నారు. ఈ వాద్యంపై 'జెగ్నకన్' అనే వరుస సమయాన్ని బట్టి రకరకాల గతుల్లో అనేక రకాలైన కోపులీ కడతారు. ముఖ్యమైన గతులు 'జెగ్నవీన్ జెగనవీన్ - జెగ్నకన్ జెగ్నకన్, ఇరడజెగ్ జెగ్ జెగ్నకన్, జెగ్జెగ్ జెగ్ నకన్ జెగ్జెగ్ జెగనకన్, జెగనకన్ - జగ్, జెగ్ నకన్- జెగ్".

పై గతులకు అనుగుణంగా సింగని వేషధారి రెండు చేతుల్ని ముందుకు చాపి ఇరువైపులా తాళ్లతో పట్టుకున్న వారిపైకి దూకటం, రెండు కాళ్లతో అడుగులు వేయటం, బస్కీలు తీయటం, కప్పగంతులు వేయటం, కూర్చోవటం, ఒక కాలిని వెనక్కిచాపటం, తర్వాత ఇంకో కాలిని వెనక్కుచాపటం గతికి అనుగుణంగా వేస్తారు. ముఖ్యంగా పీర్ల పండుగ రోజు పెద్ద సరిగెత్తు లేదా ఉరుసు రోజు, జల్దికి పోయే రోజు ఇంటి నుంచీ వేషధారి తప్పెట్ల గతులతో గుండం దగ్గరకు రావటం చావిడి దగ్గర గుమికూడిన జనానికి ఆహ్లాదం కలిగించటం ముఖ్యం. సింగని వేషాన్ని చూసి చిన్న పిల్లలు భయపడతారు. దూరంగా పారిపోతారు. శివరాత్రి రోజు శివుని కి పూజలు చేసి సింగని వేషధారులు మొక్కు చెల్లు తీర్చు కుంటారు. ఈనాటికి ఎవరైనా ఏవురునీవు అంటూనే 'నామా ల' అంటూనే 'సింగనివా' అంటారు. అలాంటి నామాల సిం గని నృత్యం ఈనాటికి అడుగంటిపోకుండా ప్రదర్శిస్తున్నా రు. ఇలాంటి వ్యష్టి నృత్యాలు జ్యోతి నృత్యం ధర్మవరం, నంద్యా ల, శింహాద్రిపురం, పెద్దకోట్ల చౌడమ్మ జాతరలో ప్రదర్శిస్తున్నా రు. ఇలాంటి నృత్యాలు మరెన్నో మరుగునప డ్డాయి. వాటిని భావి పరిశోధకులు వెలికి తీయాలని కోరుతున్నాను.

రాయలసీమ ప్రాంతంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ప్రాంతం. ప్రదర్శన కళలు కూడా ప్రత్యేకమైనవి. సీమ ప్రాంతంలో ఉరుములు, కుంచెలు గొరవయ్యలు, బీరప్ప జల్లులు, కీలుగుర్రం, మంగళ్ల కవ్వాయి కట్టెలు, తప్పెట గతులు, ఆసారి కథ, కొమ్ములు, మదిలీ, నవరంజి, పెల్లంగట్లు, జడకోలాటం, కోలాటం, స్త్రీల కోలాటం, బుర్రకథ తదితర కోకొల్లలు మరుగునపడిపోతున్నాయి. మన జాపద కళ ప్రదర్శనల్ని వెలికితీయాలని కోరుకుంటూ...

ఈ తరం వారు ముందు తరాలవారికి అందించే వరాలు మన జానపద కళారూపాలు.

# నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించాలి

**రాయలసీమ జాగృతి న్యూస్, అనంతపురం**

జిల్లాలోని అర్హులైన ఎస్సీ, ఎస్టీ యువతను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా త్వరితగతిన ఎంపిక ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన పరిశ్రమల అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జనరల్ మేనేజర్ జీ సుదర్శనబాబు, జోనల్ మేనేజర్ పీ నాగేశ్వరరావు, సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు ఎక్కువగా స్థాపించి ఉపాధి అవకాశాలు పెంచాలని సూచించారు. పరిశ్రమలకు కేటా యించిన భూములపై నెలకొన్న సమస్యలను వేగంగా పరిష్క రించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నం దున మరిన్ని పరిశ్రమలు జిల్లాకు వచ్చే అవకాశముందన్నారు. 2018-19 సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళికలు వేగవంతం చేయాలన్నారు. నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువత అనేక డిగ్రీ, యూనివర్సిటీ, పాలిటెక్నిక్, ఐటీఐల్లో వివిధ కోర్సులను అభ్యసించి నిరుద్యోగులుగా ఉన్నారని పరిశ్రమల శాఖలకు అనుబంధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో ఆయా కళా శాలల్లో ఎంపిక ప్రక్రియ చేపట్టి అర్హులైన ఎస్సీ, ఎస్టీ యువ తకు పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలని ఆయన తెలిపా రు. పరిశ్రమల శాఖలకు సంబంధించిన శాఖల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశించిన సమయంలోపే పరిష్కరిం చాలని సింగిల్ డెస్క్ పోర్టలలో నమోదు చేయాలన్నారు. పరిశ్రమలకు కావాల్సిన అదనపు సమాచారం అవసరమైతే దరఖాస్తు దారులకు తెలియజేసి సదరు సమాచారాన్ని పోర్టల లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. విజిలెన్స్ మానటిరంగ్ కమిటీలో పరిశ్రమల శాఖ జీఎం, ఎల్‌డీఎం, సంబంధిత బ్రాంచి మేనేజర్లు, తహసీల్దార్లు సభ్యులుగా ఉం టారన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ వరాహ రావు, ఫ్యాక్టరీ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, ఎల్‌డీఎం సురేష్, జోనల్ మేనేజరు, హెచ్‌డీఎఫ్‌సీ, ఇండస్ట్రియల్ బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

